క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌లో పద కొండు మంది బాధితులకు మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన తలకట్ల లక్ష్మణ్, మూస, లక్ష్మవ్వ, నాగెల్లి లక్ష్మి, జరీనాబేగం, విఠల్, స్వరూప, కావేరి, గంగారాం, పోషవ్వ, శ్రీలత కు మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కిసాన్‌ఖేత్ మండలాధ్యక్షుడు గాదారి నర్సారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరపు నర్సారెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, లియాఖత్ అలీ, సురేందర్‌రెడ్డి, గంగారెడ్డి, రాజన్న, శేఖర్‌రెడ్డి, భూమన్న, రమేశ్, జుబేర్ పాల్గొన్నారు.

ప్రముఖ నటులకు సంతాపం

నిజామాబాద్ రూరల్: ప్రముఖ నటుడు కోట శ్రీనివాస్‌రావు, నటి సరోజాదేవి మృతిపై తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. నగరంలోని సీతారాంనగర్ కాలనీలో ఉన్న సంస్థ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కవి చందన్‌రావు, డా అశోక్‌గజపతిశర్మ, రామసూర్యప్రకాశ్‌రావు, ప్రభాకర్, మూర్తి, ప్రకాశ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల విక్రయ గది సీజ్

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్ఆర్ ప్రైమ్ పాఠశాలలో అక్రమంగా పుస్తకాలు విక్రయిస్తున్న గదిని రూరల్ ఎంఈవో సేవ్లా సీజ్ చేశారు. పాఠశాలలో పుస్తకాలు విక్రయిస్తున్న విషయం తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు పాఠశాల ఎదుట మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సమాచారం మేరకు ఎంఈవో అక్కడికి వెళ్లగా పుస్తకాలు విక్రయిస్తున్నట్లు తేలడంతో గదిని సీజ్ చేశారు. ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశిధర్, నాయకులు బాలకృష్ణ, సునీల్, దుర్గాదాస్, శ్రీకాంత్, నవీన్ మున్నా, శివ తదితరులు ఉన్నారు.

ఎలాంటి తోడు లేని వారికి అండగా నిలవాలి



నిజామాబాద్ నాగారం: తోడు లేని వారికి అండగా నిలవాలని, ఆకలితో ఉన్న వారికి నిత్యం అన్నదానం చేయాలని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు పేర్కొన్నారు. మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి వాలా బాలకిషన్, కోశాధికారి జయదేవ్ వ్యాస్, సుజాత సుర్యరాజ్, పట్టేవార్ శ్రీనివాస్, సుమీల శర్మ, మద్ది గంగాధర్, ఎంవీ సుజాత రెడ్డి, సంతోష్ రెడ్డి, బోద హన్మాండ్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రైల్వే విద్యుత్ లైన్ పనులు

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ రైల్వే విద్యుత్ లైన్ పనులు కొనసాగుతున్నాయి. దిగువ ఉన్న విద్యుత్ లైన్‌ను కొంచెం ఎత్తుకు పెంచుతున్నారు. పనులు చేపడుతున్నంత సేపు రైల్వే గేటును మూసిఉంచడంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఖలీల్ వాడి: నగరంలోని నాలుగో టౌన్ పీఎస్ పరిధిలోని ఓ బార్ వెనుకాల ఉన్న కల్లు బట్టి వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మృతుడిపై ఎలాంటి గాయాలు లేవు. మృతుడు మద్యం మత్తులో మృతి చెందాడా లేదా అనుమానాస్పదంగా మృతి చెందాడా అనే కోణంలో విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,600	వెండి(కిలో)	1,14,300
22 క్యారెట్స్	91,350	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	70	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	25	50
బర్బినుకాయ	80	120	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	45	75
పుదీనా	60	90	గోరుచిక్కుడు	70	100
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్..

- రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నాం
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



బాడ్సిలో విద్యుత్ ఇంటర్ లింక్ లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్: రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్‌ను ప్రారంభించామని, ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బాడ్సి సబ్‌స్టేషన్‌లో కంజర్, బాడ్సి, మంచిప్ప విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రత్యామ్నాయ సరఫరా కోసం ఇంటర్ లింక్ లైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలోనే విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో 18 నెలల్లో 5 సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయని, ప్రస్తుతమున్న సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంచుకుంటూ, అంతరాయాలు తగ్గించుకుంటున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.125 కోట్లతో విద్యుత్ పనులు చేపట్టామని, ధర్పల్లి సబ్ డివిజన్ కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు.

వైఎస్ఆర్ పాలనలోనే ఉచిత విద్యుత్

రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైందని, 20 ఏళ్లుగా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం వల్లే పంటలు బాగా పండుతున్నాయని, ఏడాదికి 16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు.

మండలంలోని తాడెంలో ఎక్సైజ్‌శాఖ, డీఆర్‌డీవో ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ ఏడాది 1.50లక్షల ఈత మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటికే 35వేల వరకు నాటారని తెలిపారు. తాడెంలో అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, ఎన్‌డీసీసీబీ వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ రాపెల్లి రవీందర్, డీఈ రమేశ్‌రెడ్డి, ఏడీఈ బాలేష్‌కుమార్, ఎక్సైజ్ ఈఎస్ మల్లారెడ్డి, సీఐ సుస్మిత, ఎస్సై మల్లేశ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లోల్ల సాయిరెడ్డి, గిరిజన కాంగ్రెస్ చైర్మన్ కెతావత్ యాదగిరి, ఫిషర్‌మెన్ జిల్లా చైర్మన్ బోర్గాం శ్రీనివాస్, నాయకులు సూర్యారెడ్డి, గంగాప్రసాద్, అరికెల రాజారెడ్డి, జలంధర్‌రెడ్డి, గొర్కంటి లింగన్న, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్రం ఆమోదించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2019లో అగ్రవర్ణాల పేదల కోసం 13వ రాజ్యాంగ సవరణ చేసి పది శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి పార్లమెంటులో బిల్లు తెచ్చిందన్నారు. 2025లో కుల జనగణన చేసిన దామాషా ప్రకారం బీసీలకు 50శాతం పైగా విద్య, ఉద్యోగ చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సిగాచి' యాజమాన్యంపై కేసులు పెట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: సిగాచి పరిశ్రమ బాధిత కుటుంబాలను ఆదుకొని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల జిల్లా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జేసీ కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన కార్మికుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు విజయలక్ష్మి, ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, సాయారెడ్డి, కటారి రాములు, రఫియొద్దీన్, చక్రపాణి, జి.భూమయ్య, మల్లికార్జున్, శివకుమార్, ఖాజామొయినుద్దీన్, గణేశ్, విఘ్నేశ్, సాయిబాబా, గంగాధర్, భారతి, సురేశ్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



డీపీవోకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

డిచ్‌పల్లి: జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు, జిల్లా అధ్యక్షుడు శ్యాంసన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పంచాయతీ అధికారికి కలిసి వినతిపత్రం అందజేశారు. తక్కువ వేతనాలతో తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం పని చేస్తున్న జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కొందరు జీపీ కార్యదర్శులు కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. డీపీవోను కలిసిన వారిలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జేపీ గంగాధర్, నాయకులు పోశెట్టి, భారతి, గంగాధర్, జీపీ కార్మికులు ప్రభాకర్, నర్సయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

పాఠశాలలో మెహెందీ వేడుకలు



మోపాల్ : మండలంలోని ముదక్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మెహెందీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు ఒకరినొకరు మెహెందీ పెట్టుకున్నారు. మెహెందీ తో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, రసాయనాలతో తయారు చేసిన వాటిని కాకుండా సహజంగా మెహెందీని తయారు చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, జ్యోత్స్న, ప్రేమ్‌లాల్, పుష్ప పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి



సుజాతసూర్యరాజ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నిజామాబాద్‌రూరల్: విద్యార్థులు బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి అధ్యక్షురాలు సుజాతసూర్యరాజ్ అన్నారు. సారంగపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి, ఇందూరు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛానల్ గ్రిల్‌ను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆమెను హెచ్ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో లయన్ సుజాత, రేఖ, రాజేశ్వరి, సురేందర్, ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, ఉపాధ్యాయులు ఘనపురం దేవేందర్, విద్యాసాగర్, డాక్టర్ ఎస్ గంగాధర్, జావిద్, లలిత, అనిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులను వేధించటం తగదు



ధర్నా నిర్వహిస్తున్న సభ్యులు

నిజామాబాద్‌అర్బన్: వయోవృద్ధులను వేధించడం ప్రభుత్వానికి తగదని జిల్లా రిజిస్ట్రేషన్ రిటైర్డ్ అధికారి గంటా నరేందర్ అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్స్‌కు ఇవ్వాల్సిన డీఏలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ.. పీఆర్సీని అమలు చేయాలని, నగదు రహిత వైద్యాన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లావు వీరయ్య, పురుషోత్తం, వెంకట్రావు, బాబా గౌడ్, సాంబ శివరావు, శ్రీధర్, శంతన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మోపాల్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ముదక్‌పల్లి చౌరస్తాలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, రాజాకిషన్, సాయిలు, నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న పెద్ది సూరి

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ బాలికల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి డిమాండ్ చేశారు. యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కసాబ్‌గల్లిలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో మంగళవారం సర్వే నిర్వహించారు. పాఠశాల సమస్యలకు నిలయంగా మారిందన్నారు. గత ప్రభుత్వం మనఊరు – మనబడి పథకంలో ఈ పాఠశాలను ఎంపిక చేసిందని ఇందులో కేవలం పాఠశాల పైకప్పు రేకులు మాత్రమే అమర్చాని మిగతా పనులు చేపట్టలేదన్నారు. దీంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా విద్యాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి మహేశ్, నాయకులు విశాల్, సచిన్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయిల్ పామ్ సాగుపై సదస్సు



మాట్లాడుతున్న తాహెర్‌బిన్ హందాన్

నిజామాబాద్ సిటీ: ఆయిల్ పామ్ సాగుపై రాష్ట్రస్థాయి సదస్సును ఎడపల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటల వైపే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని కోరారు. సదస్సులో రైతులకు జిల్లా వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తారని అన్నారు. సదస్సును రైతులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నగేశ్‌రెడ్డి, గంగారెడ్డి, యెండల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

18న మందకృష్ణ మాదిగ రాక

నిజామాబాద్ అర్బన్: నగరంలోని లక్ష్మి కల్యాణ మండపంలో ఈ నెల 18న నిర్వహించే చేయూత వికలాంగుల పెన్షన్‌దారుల సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు జిల్లా అధ్యక్షుడు పోశెట్టి పేర్కొన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సుజాత సూర్యవంశీ, స్వామి కనక ప్రమోద్, ప్రవీణ్, కృష్ణవేణి పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేసి యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెయూలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని, మరో గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం స్టేడియాన్ని నిర్మించాలన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కార్తిక్, ప్రిన్స్, సాయినాథ్, నిఖిల్, హుస్సేన్, రాహుల్, శ్రీకాంత్, సాయికిరణ్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సంక్షిప్తం

బోర్గాం(పి) పాఠశాలలో స్కిల్స్‌డే



మోపాల్: నగరంలోని బోర్గాం(పి) పాఠశాలలో మంగళవారం స్కిల్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శంకర్ మాట్లాడుతూ.. బోర్గాం(పి) పాఠశాలలో వొకేషనల్ కోర్సులు సైతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు సైతం అందిస్తామన్నారు. ఇవి భవిష్యత్తులో ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో వొకేషనల్ టీచర్లు సోనీ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు..




ఖలీల్‌వాడి: శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి తెలిపారు. నగరంలోని శాంతి నగర్, హస్మీకాలనీ, ముజాయిద్‌నగర్ కాలనీల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం చేపట్టారు. కాలనీల్లో 62 బైక్‌లు, 13 ఆటోలు, ఒక కారును సీజ్ చేసినట్లు చెప్పారు. అనంతరం కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. కాలనీల్లో ఎవరైనా అపరిచితుల కనిపిస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నార్త్ సీఐ శ్రీనివాస్, ఎస్సై గంగాధర్, పోలీసులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ధర్పల్లి ఎస్సై కళ్యాణి సూచించారు. ధర్పల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణిని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ సభ్యుడు రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ నాయక్, అబ్దుల్ మజీద్, నజీర్, సాయిలు, బాలు, నరేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ఫీల్డ్ ట్రిప్



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను మంగళవారం ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా స్థానిక ఎల్లమ్మ ఆలయానికి తీసుకెళ్లారు. ఆలయ విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం వనభోజనం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, నరసింహారావు, సునీత, మాలతి, కృష్ణ, పీడీ గంగామోహన్, గౌతమి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్ రూరల్: నగర ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పోతలింగయ్య గుడి, పెద్ద పోచమ్మ, దేవిమాత ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ఆరె కటిక ట్రస్ట్ చైర్మన్ గొలికర్ నర్సింగ్‌రావు, సంఘం నగర అధ్యక్షుడు జమాల్‌పూర్ రమేశ్, న్యాంతాబాద్ అశోక్, మిర్యాల్కర్ ఓం ప్రకాశ్, వాంకర్, రుద్రూర్ రాజారాం, న్యాంతాబాద్ రవీందర్, ఎం మాణిక్, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

అభయహస్తం కాలనీలో..

నగరంలోని 17వ డివిజన్ అభయహస్తం కాలనీలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్, అభయహస్తం కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ద్యారంగుల కృష్ణ, నాయకులు శ్రీధర్, భాస్కర్, మంజుల, కల్పన, కొమురయ్య, రాంచందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వివేకానంద కాలనీలో..



నగరంలోని వివేకానంద కాలనీలో కొలువుదీరిన రేణుకాఎల్లమ్మ ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. బోనాలను ఊరేగించారు. అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుజ్జ రాజేశ్వరి, విజయ లక్ష్మి, సరస్వతి, భూలక్ష్మి, గౌరమ్మ, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాఠశాలలో..



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఫ్యూచర్ లైన్ కిడ్స్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ప్రియాంక మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ మహిళ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసే పండుగ అని అన్నారు. విద్యార్థులకు పండుగ విశిష్ట గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, గౌతమి, సంధ్యారాణి, మీనాక్షి, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



డిచ్‌పల్లి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని, దైవచింతన అలవర్చుకోవాలని శ్రీవశిష్ఠ సంచార సత్సంగ్ సంస్థ అధ్యక్షుడు స చ్చిదానంగిరి స్వామీజీ అన్నారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథ ఆలయంలో శ్రీవశిష్ఠ సంచార సత్సంగ్ ఆధ్వర్యంలో 117వ స త్సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 18 గ్రామాల సత్సంగ్ భక్తులు పాల్గొన్నారు. స్వామీజీ భగవద్గీత రెండవ అధ్యాయంలోని శ్లోకాలు, స్థితప్రజ్ఞుని లక్షణాలు ఎలా ఉండాలనే విషయాలపై ప్రవచించారు. భక్తులు భజన గీతాలు ఆలపించారు.

నియామకం

నిజామాబాద్ నాగారం: తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నల్ల మహేందర్‌ను నియమించినట్లు సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బి చె న్నయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నియామకపత్రాన్ని అందజేశారు.